

# స్రవంతి పరిణయం

\- రాం తేజ




"You broke the trust,ఇక నీతో మాట్లాడదలచుకోలేదు. నాకు ఎప్పటికి కాల్చేయకు, గుడ్ బై" అంటూ వస్తున్న కోపాన్ని , బాధని దిగమింగుకుని  కాల్ కట్ చేసింది స్రవంతి. తాను చేయని తప్పుకి వదిలి వెళ్లిపోతున్న స్రవంతిని ఆపలేక , ఒక వేళ ఆపితే తప్పు తానే చేసానని ఒప్పుకున్నట్టు అవుతుందని శేఖర్ నోటమాట రాక ఉండిపోయాడు .

**<u>కొన్ని నెలలు క్రితం:</u>**

స్రవంతి శేఖర్ ని మొదటిసారి చూసింది  జూబిలీహిల్స్ జంక్షన్ దగ్గర.  శేఖర్ ప్రతీదీ ఖచ్చితంగా ఉండాలనుకుంటాడు. ఆ రోజు ఎప్పట్లానే ఆఫీస్ కి బయలుదేరిన శేఖర్ రెడ్ సిగ్నల్ దగ్గరవెయిట్ చేస్తుండగా పక్కనే ఉన్న ఫుట్ పాత్మీద నుంచి ఒక బైక్ రావడం చూసి వెంటనే తనబైక్ పక్కకి పెట్టి footpath  మీద ఉన్న బైక్ వాడితో గొడవపడి కిందకు దించాడు . ఇదంతా అదే సిగ్నల్ లో స్కూటీ మీద ఉన్న స్రవంతి గమనించింది , కానీ హెల్మెట్ పెట్టుకున్న శేఖర్ మొహం  చూడలేకపోయింది . ఆరోజు స్రవంతి  మొదటిరోజు జాబ్ కి వెళ్తుంది . అప్పటికే లేట్ అయ్యిందని కంగారుగా ఆఫీస్ లో స్కూటీ పార్క్ చేసి తన డాకుమెంట్స్ submission  డెస్క్ కి చేరుకుంది . సాయంత్రం ఆఫీస్ నుంచి వెళ్లేప్పుడు తన బైక్ స్టార్ట్ చేస్తుండగా, పక్కనే ఉదయం కనిపించిన హెల్మెట్ అండ్ బైక్ పార్క్ చేసి ఉండడం గమనించి, ఒక్క

క్షణం షాక్ అయ్యింది . అతను కూడా అదేఆఫీస్ లో పనిచేస్తున్నాడని గ్రహించి పలకరిద్దామనుకుని, ఉదయం మిస్ అయిన ఛాన్స్ కనీసం ఇప్పుడైనా అతనిని చూడాలనిపించి అక్కడే వెయిట్ చేసింది . 15min వెయిట్ చేసిన తరువాత ..



"Excuse me ,కొంచెం పక్కకి జరుగుతారా? " అన్న మాటలకు ఒక్కసారి ఉలిక్కిపడి వెనక్కి తిరిగిచూసింది . ఎదురుగుండా అతను హెల్మెట్ పట్టుకుని బైక్ స్టార్ట్ చేయడానికి రెడీ గ ఉన్నాడు . "హాయ్ Im Sravanthi , ఉదయం మిమ్మల్ని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర చూసాను , I felt really good about it " అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తుండగా , "ఓహ్, థాంక్స్ " అని తన బైక్ స్టార్ట్ చేసాడు . స్రవంతి తన మాటలను కట్ చేసి bye చెప్పేసి తను స్కూటీ స్టార్ట్ చేసి వెళ్ళిపోయింది .

"నేను ఒక అబ్బాయి కోసం 15min వెయిట్ చేయడమా ?? వాడు కనీసం నేను మాట్లాడింది వినను కూడా వినకుండా థాంక్స్ చెప్పి వెళ్ళిపోతాడా?" స్రవంతి తనను తాను తిట్టుకుంది . ఇంకెప్పుడు వాడిని పట్టించుకోకూడదు అని డిసైడ్ అయ్యింది . తరువాత రోజు ఆఫీస్ కాంటీన్ లో కలీగ్స్ తో లంచ్ చేస్తుండగా వెనుకనుండి " హాలో, స్రవంతి బాగున్నారా? " అని పలకరింపు . ఎదురుగా చేతిలో ఆరంజ్ జ్యూస్ , మొహం మీద చక్కని చిరునవ్వుతో అతను నిలబడి ఉన్నాడు . తనలో తాను మురిసిపోతున్న పైకి ఎవరో కొత్త వ్యక్తి ని చూసినట్టు చూస్తుంది స్రవంతి . "I'm sorry , actually నిన్న అర్జెంటుగా ఒకరికి బ్లడ్ ఇవ్వాల్సి ఉంది . so , I was in a hurry " --అని అన్నాడు ."ok , thats fine ... నేనవేమి పట్టించుకోను ,ఇంతకీ మీ పేరు చెప్పలేదు ?" అడిగింది స్రవంతి
" I'm శేఖర్ , కొత్తగా join అయ్యారా?" బదులిచ్చాడు ..



" హా, అవును .. actually నిన్న ఆఫీస్ కి వస్తున్నప్పుడే మిమ్మల్ని చూసాను విత్ హెల్మెట్ ..సాయంత్రం పార్కింగ్ దగ్గర బైక్ అండ్ హెల్మెట్ ఉండడంతో ఇదే ఆఫీస్ అని తెలిసి ఒకసారి మీట్ అవుదామని 15 min వెయిట్ చేసి , నన్ను పరిచయం చేసుకునే సరికి మీరు కంగారుగా వెళ్లిపోయారు " గుక్కతిప్పుకోకుండా మాట్లాడింది స్రవంతి. దానికి చిన్నగా నవ్వి , "అది చెప్పా కదండీ

కొంచెం urgency ఉంది , నో వెంటనే వెళ్ళాల్సి ఉంది ." అని వెంటనే వాచ్ లో టైం చూసుకుని 'My breaktime is finished, will catch you later" అంటూ అక్కడి నుంచి వెళిపోయాడు .ఈ సారి స్రవంతి కి ఇంకాస్త కోపం వచ్చింది . ఇంకెప్పుడు కలిసినా మాట్లాడకూడదనుకున్న తాను , అతను వచ్చి పలకరిస్తే అంతలా ఎందుకు మాట్లాడిందా అని మళ్ళీ తిట్టుకుంది ..పక్కనే ఉన్న తనcolleagueహేమ , శేఖర్ గురించి అప్పుడు చెప్పిన విషయాలు తన అభిప్రాయాన్ని మార్చేశాయి .



" శేఖర్ ఎప్పుడు punctual and truthful అండ్ more committed .. You can hardly find any mistakes in him "మన ఆఫీస్ లో అందరికి మంచి impression ఉన్న ఒకే ఒక్క employee.అప్పటివరకు శేఖర్ ని అభిమానించిన స్రవంతి శేఖర్ ని ఇష్టపడడం మొదలయ్యింది .ఆఫీస్ లో అప్పుడప్పుడు అనుకోకుండా కలుసుకునే చూపులు, ఇప్పుడు తరుచుగా కలుసుకోవడం వరకు చేరాయి కానీ మాటలు ఇంకా కంచె దగ్గరే ఆగిపోయాయి .

కొన్ని రోజుల నుండి నడుస్తున్న మూగ మనసులు సినిమాకి ఛెక్ పెట్టాలని స్రవంతి నిర్ణయించుకుంది . ఆరోజు కావాలని శేఖర్ బైక్ పక్కనే తన స్కూటీ పార్క్ చేసుకుంది.

సాయంత్రం శేఖర్ కోసం అక్కడే వెయిట్ చేస్తూ,అతను రావడం గమనించి చూసి చూడనట్టు స్కూటీ స్టార్ట్ చేసి ,అతను దగ్గరకు రాగానే బ్రేక్ వేసింది , కళ్ళు కలుసుకున్నాయి . " Hi , ఆఫీస్ నుంచి వస్తున్నారా ?"అని తను అడిగిన ప్రశ్నకు తనే తిట్టుకుంది . కానీ శేఖర్ జవాబు కూడా అంటే ఆశ్చర్యం కలిగించింది :" అవునండి, మీరు ?" ఇద్దరు ఆఫీస్ పార్కింగ్ లోనే ఉండి ఇలా మాట్లాడుకోవడంతో ఇద్దరి పెదవులపై చిన్న చిరునవ్వు అలా పలకరించి వెళ్ళిపోయింది . నా బ్లడ్ గ్రూప్ O –ve , చాల rare,నో ఎప్పుడైనా అవసరముంటే కాల్ చెయ్యండి "అని అంది స్రవంతి . "హా తప్పకుండ, మీ number ఇవ్వలేదు ?" రెట్టింపు ఉత్సాహంతో అడిగాడు శేఖర్ . ఇద్దరి contact list లోకి కొత్త పేర్లు వచ్చి చేరాయి.ఇద్దరు bye చెప్పుకుని వెళ్లిపోయారు .



**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sravanti+Parinayam](http://kinige.com/book/Sravanti+Parinayam)**

* * *